బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

అలంపూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- **గ్రామాల్లో ఇంటింటి ప్రచారం**

ఉండవెల్లి, నవంబర్ 27 : మండలంలోని తక్కశిల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాల కర్రపత్రాలను పంచి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రవి, నరసింహగౌడ్ పాల్గొన్నారు.

గడపగడపకూ బీఆర్ఎస్

అయిజ రూరల్, నవంబర్ 27 : మండలంలోని సోమవారం ఆయా గ్రామాల్లో గడపగడపకూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సత్యారెడ్డి, బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ పల్లయ్య మాట్లాడారు.

అలంపూర్‌లో ప్రచారం

అలంపూర్,నవంబర్ 27 : బీఆర్ఎస్ బరిలో ఉన్న విజయుడి గెలుపు కోసం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. ప్రతిగడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.

రాబోయేది రైతురాజ్యం..

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 27 : రాబోయేది రైతురాజ్యమని బీఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ జిల్లామహిళ విభాగం అధ్యక్షురాలు రంగుసుమలత తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని శాసనూలు, దువాసి పల్లె,వీరాపురం, గార్లపాడు,తిమ్మాపూర్ గ్రామాల్లో సర్పంచ్ మల్లన్న, నాగబళిమి,బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా..

అయిజ, నవంబర్ 27 : అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు విజయం ఖాయమని బీఆర్ఎస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం అయిజ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు తరపున ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు.

ఉండవెల్లి : తక్కశిలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఈడిగోనిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

శివాలయాల్లో కార్తీకశోభ

అలంపూర్‌లో శివాలయంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

- దీపాల కాంతులతో భక్తిపరవశం
- భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు

రాజోళి, నవంబర్ 27 : శివయ్యను నిండుగా కోలుచుకునే మాసం కార్తీక మాసం. కార్తీక సోమవారం పౌర్ణమి పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శివాలయాల్లో మహిళల శివనామస్మరణలతో దీపాలను వెలిగిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం తెల్లవారుజాము నుంచి తుంగభద్రానదిలో ప్రత్యేక స్నానాలు ఆచరిస్తూ నదిలో నుంచి నీటిని తెచ్చి పరమశివుడికి అభిషేకాలు, రుద్రాభిషేకాలు, బిల్వార్చనలతో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పచ్చర్ల గ్రామంలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మహిళలు వెలిగించిన దీపాల కాంతులు భక్తిపారవశ్యాన్ని నింపాయి.

పులకించిన పుణ్యక్షేత్రం

అలంపూర్,నవంబర్ 27 : దేశంలో పవిత్రమైనదిగా భావించబడే బహుళ ప్రాచుర్యం పొందిన పండుగ కార్తీక పౌర్ణమి. దీనిని తెలంగాణ పరిభాషలో జీడికంటి పున్నమీ అని కూడా పిలుస్తారు. రాష్ట్రంలోని ఏకైక శక్తి పీఠమైన అలంపూర్ శైవక్షేత్రం కార్తీక పౌర్ణమి సోమవారం రోజున భక్తులతో పులకించిపోయింది. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రకళ ఆలయాలను దర్శించుకున్నారు. జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ ఈవో పురెందర్‌కుమార్ ఏ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

వైభవంగా కార్తీక పౌర్ణమి

ఉండవెల్లి, నవంబర్ 27 : మండలంలోని అలంపూర్ చౌరస్తా అభయాంజనేయస్వామి అలయంలో కార్తీక పౌర్ణమిని సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళ స్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలిగించి స్వామి వారికి ఆకుపూజ, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

కల్యాణం.. కమనీయం..

అయిజ, నవంబర్ 27 : ధన్వంతరి వేంకటేశ్వరస్వామి కల్యాణం కమణీయంగా నిర్వహించారు. మండలంలోని ఉత్తనూరు గ్రామంలో కొలువు దీరిన ధన్వంతరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవిలతో ధన్వంతరి వేంకటేశ్వరస్వామి కల్యాణం వేదపండితుల మంత్రోచ్చరణలు.. మేళాతాళాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ శ్రీవారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రథంపై ఆశీనులైన శ్రీవారు గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు.

అయిజలో..

అయిజ, నవంబర్ 27 : మండలంలో ఆలయాలకు కార్తీక శోభ సంతరించుకున్నది. కార్తీక మాసం రెండో సోమవారం కావడంతో తెల్లవారు జామునే భక్తులకు శివాలయాలకు చేరుకుని కార్తీక దీపాలను వెలిగించి, పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని భ్రమరాంబిక, గుంత రామలింగేశ్వరస్వామి, మిట్ట రామలింగేశ్వరస్వామి, నీలకంఠేశ్వరస్వామి బోయపేటలోని శివాలయం, టీచర్స్ కాలనీలోని శివాంజనేయస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అయ్యప్ప స్వాములు, శివ స్వాముల భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది.

రాజోళిలో శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అయిజ : ఉత్తనూరులో రథంపై ఊరేగుతున్న వేంకటేశ్వరస్వామి

అయిజలో శివాలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

పుల్లూరు చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

సరిహద్దులో వాహన తనిఖీలు

ఉండవెల్లి, నవంబర్ 27 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో మూడురోజుల్లో ఎన్నికలుండడంతో కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్‌లు, ఎస్ఎస్‌టీ టీమ్ సభ్యులు వాహనాలను తనిఖీ చేస్తూ అనుమతి ఇస్తున్నారు. మండలంలోని పుల్లూరు టోల్ ప్లాజ వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ 24 గంటల పాటు అధికారులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అధిక మొత్తంలో మద్యం, డబ్బుతో పాటు ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులపై నిఘా ఉంచిన్నట్లు చెక్‌పోస్ట్ అధికారులు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతం

వడ్డేపల్లి, నవంబర్ 27 : శాంతినగర్‌లోని సీతారామాలయంలో సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. అలాగే కార్తీక మాసపూజలో భాగంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పాల్గొన్న భక్తులకు పూజారి భాస్కరాచారి ప్రసాద వితరణ చేశారు. కొమ్మాల పాటి హనుమంతరావు, శ్రీలక్ష్మి దంపతులు భక్తులకు అన్నదాన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసచౌదరి, పూర్ణచంద్రరావు, శివ, పరుశ, వెంకటనారాయణ, ముఖర్జి, కిశోర్ పాల్గొన్నారు.

రామాలయంలో వ్రతాన్ని నిర్వహిస్తున్న భక్తులు